# ఆ సినిమాలో శివగామి లేదా?

ఒకప్పుడు స్టార్ హీరోయిన్ గా రెండు దశాబ్దాల పాటు సౌత్ ఇండియాని రూల్ చేసిన రమ్యకృష్ణ తరువాత తల్లి పాత్రలకి కేరాఫ్ అడ్రెస్ గా మారింది. క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా బిజీ అయ్యింది. ముఖ్యంగా 'బాహుబలి' సిరీస్ లో ఆమె చేసిన శివగామి క్యారెక్టర్ రమ్యకృష్ణకి విశేషమైన కీర్తి తీసుకొచ్చింది. రాజమాతగా పవర్ ఫుల్ గా లో రమ్యకృష్ణ పెర్ఫార్మెన్స్ విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది. ఆ సినిమా తర్వాత రమ్యకృష్ణకి చాలా అవకాశాలు వచ్చిన సెలక్టివ్ గా మూవీస్ చేస్తోంది. సినిమాలలో క్యారెక్టర్ ప్రాధాన్యత బట్టి మాత్రమే ఒప్పుకుంటుంది. ఆమె ఈ ఏడాది సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం', రాజ్ తరుణ్ 'పురుషోత్తముడు' సినిమాలలో కనిపించింది. ఈ రెండు ఆశించిన స్థాయిలో మెప్పించలేదు. ఇదిలా ఉంటే నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో తెరకెక్కనున్న 'ది ప్యారడైజ్' సినిమా కోసం రమ్యకృష్ణకి ఎంపిక చేశారనే టాక్ వినిపించింది. ఇప్పటికే ఈ చిత్రంలో విలక్షణ నటుడు, కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ప్రతినాయకుడిగా కన్ఫర్మ్ అయ్యారనే ప్రచారం



నడుస్తోంది. దీనిపై అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటన రాలేదు. రమ్యకృష్ణ ఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించబోతోందనే ప్రచారంపై కూడా మేకర్స్ ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. తాజాగా మరో న్యూస్ వైరల్ అవుతోంది. రమ్యకృష్ణ ఈ సినిమాలో నటించడం లేదంట. ఎవరు ఆమెని సంప్రదించలేదని టాక్ నడుస్తోంది. శ్రీకాంత్ ఓదేల ప్రస్తుతం ఈ సినిమా క్యాస్టింగ్ అండ్ క్రూని ఫైనల్ చేసే పనిలో ఉన్నారు. అనిరుద్ రవిచందర్ ని ఈ సినిమా కోసం మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. అయితే అతను కూడా తప్పుకున్నాడనే ప్రచారం నడుస్తోంది. అనిరుద్ చేతిలో ఇప్పుడు అరడజనుకి పైగా సినిమాలు ఉన్నాయి. వీటిని పూర్తి చేయడానికి మెజారిటీ టైం కేటాయించాల్సి ఉంది. అందుకే 'ది ప్యారడైజ్' నుంచి తప్పుకున్నాడంట. ఇప్పుడు రమ్యకృష్ణ కూడా ఈ చిత్రంలో చేయడం లేదనే న్యూస్ తెరపైకి వచ్చింది. ఆమె కూడా బిజీ షెడ్యూల్స్ కారణంగానే అందుబాటులోకి రావడం లేదట. ఇదిలా ఉంటే నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం శైలేష్ కొలను దర్శకత్వంలో 'హిట్ 3' మూవీ చేస్తున్నారు. ఈ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదేలతో 'ది ప్యారడైజ్' సినిమాని సెట్స్ పైకి తీసుకొని వెళ్లే అవకాశం ఉంది. 2025 ఏప్రిల్ తర్వాత ఈ సినిమా స్టార్ట్ అవ్వొచ్చని అనుకుంటున్నారు. మరి అది ఎంత వరకు సాధ్యం అవుతుందనేది వేచి చూడాలి.

# అంచనాలు సంచలనాలయ్యేలా పీసీ మళ్లీ దిగుతోందా!

ప్రియాంక చోప్రా హాలీవుడ్ కి వెళ్లిన తర్వాత బాలీవుడ్ సినిమాలకు పూర్తిగా దూరమైన సంగతి తెలిసిందే. నిక్ జోనాస్ ని వివాహం చేసుకున్న తర్వాత న్యూయార్క్ లో కాపురం పెట్టింది. అటుపై బాలీవుడ్ వైపు చూడటమే మానేసింది. ఇంకా చెప్పాలంటే ఇండియా రావడమే రేర్ గా మారింది. ఆ మధ్య సోదరుడి వివాహం నేపథ్యంలో ఇండియాకి వచ్చింది. అదే సమయంలో బాలీవుడ్ లో తాను నిర్మిస్తున్న హిందీ సినిమా పానీ సినిమా పనులు కూడా పనిలో పనిగా చక్కబెట్టి వెళ్లిపోయింది. బాలీవుడ్ లో పీసీ చివరిగా %-%ది స్కై ఈజ్ పింక్%-% సినిమా చేసింది. ఆ తర్వాత మళ్లీ హిందీ సినిమాల వైపు చూసింది లేదు. గత రెండు..మూడేళ్లగా మళ్లీ కంబ్యాక్ అవుతుందనే ప్రచారం జరిగింది గానీ అది ఇంతవరకూ సాధ్యపడలేదు. దీంతో పీసీ ని హిందీ జనాలు కూడా మర్చిపోయారు. ఆమెని హాలీవుడ్



హీరోయిన్ల ఖాతాలో వేసేసారు. అప్పుడప్పుడు ఇన్ స్టా లో పీసీ ఫోటోలు చూసి సంబర పడటం తప్ప! రియల్ ప్రియాంకను ఇక హిందీ తెరపై చూడటం కష్టమేననుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రియాంక చోప్రా బాలీవుడ్ అభిమానులకు ఓ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఏడాది ఓ హిందీ సినిమా ప్రకటిస్తున్నట్లు తెలిపింది. %-%భారతీయ సినిమాలు ఎప్పుడూ నా హృదయానికి దగ్గరగానే ఉంటాయి. అందుకే నా అభిమానులతో పాటు నాకు కూడా బాలీవుడ్ కి తిరిగి రావాలని ఆసక్తిగా ఉంది. ప్రస్తుతం ఓ హిందీ సినిమాకు సైన్ చేసే పనిలో ఉన్నాను. ఈ ప్రాజెక్ట్ కోసం ప్రేక్షకులు ఎక్కువ రోజులు ఎదురు చూడాల్సిన పనిలేదు. మీ అందరి అంచనాలు మించేలా ఉంటుదీ చిత్రం. పూర్తి వివరాలు త్వరలోనే ప్రకటిస్తాను .18 ఏళ్లకే పరిశ్రమలోకి వచ్చాను. అప్పటి నుంచి ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నా. నటిగా రాణిస్తున్నందుకు గర్వపడుతున్నాను. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎన్నో అనుభవాలున్నాయి%-% అని తెలిపింది.




# 2024 నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ఎవరు..?



2024 సంవత్సరం చివరికి వచ్చేశాం. గడిచిన ఏడాది కాలంలో భారతీయ చిత్ర పరిశ్రమలో అనేక సినిమాలు బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. సక్సెస్ రేట్ ఎంతనేది పక్కన పెడితే, విజయం సాధించిన సినిమాల వరకూ భారీ వసూళ్లే రాబట్టాయి. ఇక ఈ ఇయర్ లో చాలామంది నటీనటులు తమ అద్భుతమైన నటనతో ఆడియన్స్ ను మెస్మరైజ్ చేశారు. ఒకరికి మించి మరొకరు అనే విధంగా నటించారు. దీంతో ఈ ఏడాది బెస్ట్ యాక్టర్ గా నేషనల్ ఫిల్మ్ అవార్డ్ ఎవరికి దక్కుతుందనేది ఆసక్తికరంగా మారింది. దీనిపై ఇప్పటి నుంచే చర్చలు మొదలయ్యాయి.

**అల్లు అర్జున్ – 'పుష్ప 2'** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ "పుష్ప 2: ది రూల్" సినిమాతో బాక్సాఫీస్ ను రూల్ చేస్తున్నారు. 11 రోజుల్లోనే 1400 కోట్లకి పైగా కలెక్షన్లు సాధించి, ఆల్ టైమ్ హయ్యెస్ట్ గ్రాసర్స్ లిస్టులో టాప్-3లో నిలిచింది. ఒక కమర్షియల్ మూవీ రేంజ్ లో రికార్డులు క్రియేట్ చేస్తోందంటే, దానికి ప్రధాన కారణం ఈ చిత్రంలో బన్నీ నటన అని చెప్పాలి. పుష్పరాజ్ పాత్రలో అద్భుతమైన పర్ఫార్మెన్స్ చేసాడు. జాతర ఎపిసోడ్, ఇంటర్వెల్ సీన్, క్లైమాక్స్ తర్వాత వచ్చే ఎమోషనల్ సన్నివేశాల్లో యాక్టింగ్ ఇరగదీశాడు. కాబట్టి 'పుష్ప 1'తో జాతీయ ఉత్తమ నటుడిగా పురస్కారం అందుకున్న అల్లు అర్జున్.. మరోసారి బెస్ట్ యాక్టర్ గా అవార్డ్ సాధిస్తారని సినీ అభిమానులు భావిస్తున్నారు.

**పృథ్వీరాజ్ సుకుమారన్ – ది గోట్ లైఫ్:** మలయాళ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం "ది గోట్ లైఫ్". సర్వైవల్ డ్రామాని 'ఆడు జీవితం' పేరుతో తెలుగులోనూ రిలీజ్ చేశారు. వాస్తవ ఘటనల ఆధారంగా పూర్తిగా ఎడారి ప్రాంతంలో తీసిన తొలి భారతీయ సినిమా ఇది. 90వ దశకంలో బ్రతుకు తెరువు కోసం అరబ్ దేశాలకు వలస వెళ్లిన నజీబ్ మహ్మద్ అనే యువకుడి జీవిత కథతో ఈ మూవీ తీశారు. ఇందులో నజీబ్ పాత్రలో పృథ్వీరాజ్ ఒదిగిపోయారు. ఆయన స్క్రీన్ మీద కనిపించిన విధానం, క్యారక్టర్ కి తగ్గట్టుగా తనని తాను మార్చుకుంటూ నటించిన తీరు అద్భుతమనే చెప్పాలి. దీని కోసం ఆయన ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా 16 ఏళ్ళ పాటు కష్టపడ్డారు. తన పాత్ర కోసం 30 కేజీల బరువు తగ్గాడు. కొన్ని సీన్స్ లో నగ్నంగా నటించడానికి కూడా ఆయన వెనకాడలేదు. తప్పకుండా పృథ్వీకే ఈ ఏడాది ఉత్తమ నటుడి అవార్డు వరిస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు.

**మమ్ముట్టి – భ్రమయుగం:** మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించి వైవిధ్యమైన చిత్రం "భ్రమయుగం". కంప్లీట్ గా బ్లాక్ అండ్ వైట్ ఫార్మాట్‌లో చిత్రీకరించబడిన ఈ పీరియడ్ హారర్ థ్రిల్లర్ కథంతా మూడు పాత్రల చుట్టూనే తిరుగుతుంది. అందులో కొడుమాన్ పొట్టి అనే క్యారక్టర్ లో మమ్ముట్టి మెస్మరైజ్ చేశారు. ఒక్క మాటలో చెప్పాలంటే నట విశ్వరూపం చూపించారు. సినిమా మొత్తాన్ని తన యాక్టింగ్ తోనే నడిపించారు. ముఖ్యంగా క్లైమాక్స్ లో ఆయన నటన కట్టిపడేస్తుంది. ఇప్పటికే మూడుసార్లు నేషనల్ అవార్డ్ అందుకున్న మమ్ముట్టి.. ఈసారి బెస్ట్ యాక్టర్ గా మరో పురస్కారాన్ని తన ఖాతాలో వేసుకుంటారని అనుకుంటున్నారు.

**విక్రమ్ – తంగలాన్:** వర్సటైల్ హీరో చియాన్ విక్రమ్ ప్రధాన పాత్రలో నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా "తంగలాన్". కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో 19వ శతాబ్దంలో జరిగే కథతో ఈ సినిమా తెరకెక్కింది. ఇందులో విక్రమ్ కథానుగుణంగా ఐదు పాత్రల్లో నటించారు. సినిమాలో ప్రధానంగా తంగలాన్ ముని, కాడైయన్ వంటి రెండు పాత్రల్లో ఎక్కువగా కనిపిస్తారు. దీని కోసం విక్రమ్ మామూలుగా కష్టపడలేదు. తంగలాన్ పాత్రలోకి పరకాయ ప్రవేశం చేశారు. ఒక విధంగా ప్రాణం పెట్టి నటించాడని చెప్పాలి. పూర్తి డీగ్లామర్‌గా, ఒంటిపై కేవలం ఒక గోచీతో అచ్చమైన ఆదివాసిలా తను కనిపించిన తీరు, పలికించిన హావభావాలు అందర్నీ కట్టిపడేస్తాయి. ఇలాంటి ప్రయోగాత్మక క్యారక్టర్స్ ఆయన తప్ప ఇంకెవరూ చేయలేరేమో అనే విధంగా నటించారు. గతంలో 'శివ పుత్రుడు' సినిమాకి బెస్ట్ యాక్టర్ గా జాతీయ అవార్డ్ అందుకున్న చియాన్.. ఈ ఏడాది మళ్ళీ ఉత్తమ నటుడిగా నిలుస్తారని ఆయన అభిమానులు అంటున్నారు.

**విజయ్ సేతుపతి – మహారాజా:** విజయ్ సేతుపతి కెరీర్ లో మైలురాయి 50వ చిత్రం "మహారాజా". ఇందులో ఒక సాధారణ బార్బర్ పాత్రలో సేతుపతి సహజమైన నటనతో ఆద్యంతం కట్టిపడేశాడు. లక్ష్మిని వెతికి పెట్టాలంటూ ఓవైపు అమాయకంగా నటిస్తూనే, మరోవైపు తన కూతురికి అన్యాయం చేసిన వాళ్లను వెంటాడి హతమార్చే తీరు ఆయన పరిపూర్ణమైన నటనా ప్రతిభకు అద్దం పడతాయి. చాలా సన్నివేశాల్లో కళ్లతోనే ఆయన పండించే భావోద్వేగాలు సినిమాలో హైలైట్ అనిపిస్తాయి. 'సూపర్ డీలక్స్' సినిమాకు గాను బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్ గా నేషనల్ ఫిలిం అవార్డ్ అందుకున్న సేతుపతి.. ఈసారి బెస్ట్ యాక్టర్ గా నిలిచే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# హాలీవుడ్ మూవీ కోసం సూపర్‌స్టార్ ఫ్యాన్స్ ఎదురు చూపులు



హాలీవుడ్ మూవీ 'ముఫాసా ది లయన్ కింగ్' సినిమా ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ కానుకగా విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. డిసెంబర్ 20న విడుదల కాబోతున్న ముఫాసా ది లయన్ కింగ్ కోసం తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ది లయన్ కింగ్ గతంలో తెలుగులో మంచి విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఇప్పుడు అదే సినిమాకు సీక్వెల్‌గా రాబోతుంది. గతంలో విజయం సొంతం చేసుకున్న లయన్ కింగ్ కి సీక్వెల్ కావడంతో తెలుగులో అంచనాలు భారీగా ఉన్నాయి. పైగా ఈ సినిమాలోని మెయిన్ పాత్రకు మహేష్ బాబు డబ్బింగ్ చెప్పడంతో సినిమా స్థాయి మరింతగా పెరిగింది.

ముఫాసా ది లయన్ కింగ్ సినిమాకు మహేష్ బాబు డబ్బింగ్ చెప్పడంతో పాటు ఆయన భార్య నమ్రత శిరోద్కర్ ఆ సినిమా ప్రమోషనల్ ఈవెంట్‌లోనూ పాల్గొన్నారు. పైగా సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఇక కీలక పాత్రల కోసం బ్రహ్మానందం, అలీ సైతం డబ్బింగ్ చెప్పడంతో అంచనాలు మరింతగా పెరిగాయి. మహేష్ బాబు వాయిస్ ఇవ్వడంతో ఆయన సినిమా వచ్చినంతగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఆయన నటించిన గుంటూరు కారం ఫ్లాప్ కావడంతో ఈ సినిమాపై ఫ్యాన్స్ చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తున్నారు. ఈ హాలీవుడ్ మూవీ హిట్‌ను మహేష్ బాబు ఖాతాలో వేసుకునే విధంగా ప్లాన్ చేస్తున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందిన ముఫాసా ది లయన్ కింగ్‌కు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఆధరణ ఉంది.

భారీ బజ్ నేపథ్యంలో సినిమాను పెద్ద ఎత్తున విడుదల చేయబోతున్నారు. తెలుగు స్టార్ హీరోల సినిమాలు ఏ స్థాయిలో విడుదల అవుతాయో అదే స్థాయిలో ముఫాసా సినిమాను విడుదల చేసే విధంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. గతంలో వచ్చిన ది లయన్ కింగ్ తో పోల్చితే మరింత ఆకట్టుకునే విధంగా సినిమా ఉంటుంది అనే విశ్వాసంను మేకర్స్ వ్యక్తం చేస్తున్నారు. ఇండియా మొత్తం అత్యధిక స్క్రీన్స్ లో సినిమాను విడుదల చేస్తున్నామని బయ్యర్లు తెలియజేశారు. తెలుగు లో మహేష్ బాబు వంటి స్టార్ డబ్బింగ్ చెప్పగా ఇతర భాషల్లోనూ అదే స్థాయి స్టార్స్ తో డబ్బింగ్ చెప్పించారు. అందుకే సినిమాకు అన్ని భాషల్లోనూ విపరీతమైన క్రేజ్ ఉంది. తెలుగు లో ఈ సినిమా ఎంతగా వసూళ్లు సాధిస్తుంది అనేది చూడాలి.

# అనుష్కకి ఇంట్లో ఫుల్ ఎంకరేజ్ మెంట్..!

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్స్ లో తనకంటూ ఒక ప్రత్యేకత తెచ్చుకుంది స్వీటీ అనుష్క. యోగా టీచర్ గా ఉన్న ఆమెను పూరీ తను డైరెక్ట్ చేసిన సూపర్ సినిమాలో కథానాయికగా తీసుకున్నాడు. ఆ సినిమాతోనే ఆమె ప్రేక్షకుల్లో తన మార్క్ వేసుకునేలా చేసింది. ఇక అప్పటి నుంచి యువ హీరోలతో నటిస్తూ క్రేజ్ తెచ్చుకుని స్టార్ ఛాన్స్ లను అందుకుంది అనుష్క. ముఖ్యంగా లేడీ ఓరియెంటెడ్ కథలకు ఎవరు సాహసించని టైం లో అనుష్క ముందుకొచ్చింది. అదే అమ్మడి కెరీర్ ప్రత్యేకంగా నిలిచేలా చేసింది. అనుష్క చేసిన అరుంధతి సినిమా ఎంత మంచి సక్సెస్ అందుకుందో తెలిసిందే. ఐతే ఆ సినిమాకు ముందు అనుష్క ఎంపిక కాలేదు. కన్నడ స్టార్ హీరోయిన్ మమతా మోహన్ దాస్ ని కోడి రామకృష్ణ తీసుకోవాలని అనుకోగా ఆమె కాదని చెప్పడంతో అనుష్క ఈ ప్రాజెక్ట్ లోకి వచ్చింది. అప్పటివరకు కమర్షియల్ సినిమాల్లో చేస్తూ రొమాంటిక్ ఇమేజ్ ఉన్న అనుష్క అరుంధతితో కంప్లీట్ యాక్టర్ గా ప్రూవ్ చేసుకుంది. ఐతే మరోపక్క స్టార్ సినిమాల్లో రెగ్యులర్ పాత్రలు కూడా చేసింది.



అరుంధతి, రుద్రమదేవి, భాగమతి ఇలాంటి సినిమాలు అనుష్క మాత్రమే చేయగలదు అన్న రేంజ్ లో క్రేజ్ తెచ్చుకుంది అనుష్క. అంతేకాదు గ్లామర్ విషయంలో అనుష్క ఎక్కడ తగ్గేది లేదని అంటుంది. బిల్లా సినిమా కోసం అనుష్క మోనోకిని షో చేసింది. ఐతే ఆ సినిమా చూసిన అనుష్క మదర్ ఇంకాస్త స్టైల్ గా ఉండాల్సింది అన్నట్టుగా అన్నారట. మోనోకినికే అమ్మ ఎలా స్పందిస్తారో అనుకున్న అనుష్క ఆమె ఎంకరేజ్ మెంట్ కి షాక్ అయ్యిందని ఆమధ్య ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ఇంట్లో వాళ్లు పర్వాలేదు అన్నా సరే అనుష్క ఎప్పుడు బోర్డర్ దాటలేదు. స్టార్ సినిమాల్లో అనుష్క ఇంపార్టెన్స్ ఏంటన్నది గుర్తించిన దర్శక నిర్మాతలు చేస్తే అనుష్కనే చేయాలి అని పట్టుబట్టి చేయించిన సినిమాలు ఉన్నాయి. ఐతే ఈమధ్య కెరీర్ పరంగా కాస్త గ్యాప్ ఎక్కువ ఇస్తున్న అమ్మడు ప్రస్తుతం క్రిష్ డైరెక్షన్ లో ఘాటి సినిమా చేస్తుంది. ప్రచార చిత్రాలు చూస్తుంటే అనుష్కకు మళ్లీ మరో సూపర్ హిట్ సినిమాగా ఘాటి నిలిచేలా ఉంది. అనుష్కతో వేదం సినిమా కోసం కలిసి పనిచేసిన క్రిష్ మళ్లీ ఇన్నాళ్లకు ఈ సినిమా చేస్తున్నాడు. స్వీటీ ఫ్యాన్స్ కి ఈ ఘాటి సూపర్ ట్రీట్ అందించేలా ఉంటుందని తెలుస్తుంది. అనుష్క మరోసారి తన విశ్వరూపం చూపించేందుకు ఘాటితో వస్తుంది.

# వెంకీ మామ ఈసారి గట్టిగానే..?

సైంధవ్ సినిమాతో ఊహించని డిజాస్టర్ అందుకున్న విక్టరీ వెంకటేష్ తన నెక్స్ట్ సినిమా అసలు టార్గెట్ మిస్ అవ్వకూడదని పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వస్తున్నాడు. తనకు ఆల్రెడీ %ఖీ2, ఖీ%3 సినిమాలతో హిట్లు అందించిన అనీల్ రావిపుడి డైరెక్షన్ లోనే సంక్రాంతికి వస్తున్నాం అంటూ వస్తున్నారు. ఐతే ఈ సినిమా మీద మొన్నటిదాకా పెద్దగా అంచనాలు లేవు. సంక్రాంతికి ఆల్రెడీ చరణ్ గేమ్ ఛేంజర్, బాలకృష్ణ డాకు మహారాజ్ వస్తున్నాయి. వాటితో పాటు వెంకటేష్ సంక్రాంతికి వస్తున్నాం రిలీజ్ అవుతుంది. సంక్రాంతికి ఫ్యామిలీ ఎంటర్టైనర్ సినిమా వస్తే తప్పకుండా ఆడియన్స్ సూపర్ హిట్ చేస్తారు. ఐతే వెంకటేష్ తో ఆల్రెడీ సంక్రాంతికే వచ్చి హిట్ కొట్టిన డైరెక్టర్ అనీల్ రావిపుడి ఈసారి పక్కా ప్లానింగ్ తో వస్తున్నారు. వెంకటేష్ సరసన ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమా నుంచి వచ్చిన రెండు సాంగ్స్ చార్ట్ బస్టర్ గా నిలిచాయి. గోదారి గట్టు మీద సాంగ్ ఇన్ స్టంట్ హిట్



అయ్యింది. ఆ పాటని ఒకప్పటి మ్యూజిక్ డైరెక్టర్ రమణ గోగులతో పాడించడం కూడా కలిసి వచ్చింది. ఇక లేటెస్ట్ గా వెంకటేష్ బర్త్ డే సందర్భంగా రెండో సాంగ్ రిలీజ్ చేశారు. ఈ సాంగ్ కూడా సూపర్ అనిపించుకుంది. సంక్రాంతికి ఏదో ఫ్యామిలీ సినిమా తో వస్తున్నాడులే అనుకుంటే పొరబడినట్టే అవుతుంది. వెంకీ మామ సెంటిమెంట్ వర్క్ అవుట్ అయితే ప్రేక్షకులు క్యూ కట్టేస్తారు. అసలే అనీల్ రావిపుడి అటు కామెడీ ఇటు సెంటిమెంట్ రెండిటి మీద మంచి పట్టు సాధించాడు. కాబట్టి వెంకటేష్ తో చేస్తున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో పక్కా హిట్ కొట్టే అవకాశం ఉంది. ఈ సినిమాకు భీమ్స్ ఇస్తున్న మ్యూజిక్ మేజర్ గా ప్లస్ అయ్యేలా ఉంది. సినిమాను దిల్ రాజు ఫ్యామిలీ ఆడియన్స్ టార్గెట్ తోనే తెరకెక్కిస్తున్నారు. మరి వెంకటేష్ సినిమా సంక్రాంతికి వచ్చి సక్సెస్ అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. ఐతే సంక్రాంతికి వచ్చే సినిమాల్లో గేమ్ ఛేంజర్ క్లాస్ యాక్షన్ ఎంటర్టైనర్ కాగా.. డాకు మహారాజ్ సినిమా ఊర మాస్ మూవీగా వస్తుంది. ఈ రెండిటి మధ్య కంప్లీట్ ఫ్యామిలీ మూవీగా సంక్రాంతికి వస్తున్నాం సినిమా వస్తుంది. అందుకే ఈ సినిమా చూసేందుకు ఫ్యామిలీ ఆడియన్స్ మొదట ప్రిఫర్ చేస్తారు. ఇక సినిమా అనుకున్న రేంజ్ లో ఉంది అంతే మాత్రం ష్యూర్ షాట్ సంక్రాంతి విన్నర్ అయ్యే ఛాన్స్ ఉంది. ఐతే సంక్రాంతి బరిలో వస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా కూడా దిల్ రాజు నిర్మిస్తున్నారని తెలిసిందే.

